క్లుప్తంగా

నేడు మాదిగల ఆత్మగౌరవ సమావేశం

అర్వపల్లి : అర్వపల్లిలో ఆదివారం మాదిగల ఆత్మగౌరవ సమావేశం నిర్వహిస్తున్నట్లు పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారినే అభ్యర్థులుగా పోటీలో ఉంచాలన్నారు. నియోజకవర్గంలో 40 వేల మందికి పైగానే మాదిగలు ఉన్నారని గుర్తుచేశారు. మాదిగలకు టికెట్ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆత్మగౌరవ సమావేశానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ప్లీనరీని జయప్రదం చేయాలి

భానుపురి : హైదరాబాద్‌లో ఆదివారం జరిగే మున్నూరుకాపుల రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జలవిహార్‌లో జరిగే ఈ ప్లీనరీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 119 నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, జిల్లా, మండలాల అధ్యక్షులు, గ్రామ కమిటీల సభ్యులు తదితరులు హాజరుకావాలని కోరారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, శాసనసభ ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించాలని తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : మదర్ థెరిస్సా జయంతి వేడుకలను మాలిపురం బుడగ జంగాల కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : గోరెంట్ల గ్రామానికి చెందిన బీజేపీ మాజీ గ్రామ అధ్యక్షుడు బండి మహేష్ తండ్రి బండి జానయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య శనివారం బాధితుడిని పరామర్శించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు భూతం సాగర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎలిమినేటి రాము, యాటకారి మహేష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన పూర్తి

అర్వపల్లి : గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన శనివారంతో పూర్తయింది. పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టారు. మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకానికి 1,748 దరఖాస్తులు రాగా పరిశీలనలో 1,557 దరఖాస్తుదారులను ఇళ్లకు అర్హులుగా గుర్తించారు. 191 దరఖాస్తులను తిరస్కరించినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. అర్హుల జాబితాను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు.

స్థానికేతరులను ఓడించాలి

అర్వపల్లి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికేతరులను ఓడించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, హైకోర్టు న్యాయవాది దందోలు తిరుపతి అన్నారు. శనివారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. స్థానికుడినైన తనను తప్పకుండా గెలిపించాలని కోరారు. బహుజనులకు బీఎస్పీ ద్వారానే తగిన న్యాయం జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ దళితులకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీఎస్పీ జిల్లా నాయకుడు దాసరి శ్రీను, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందంజ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. శనివారం తిరుమలగిరిలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆనంద్‌భాస్కర్, జిల్లా కార్యదర్శులు సిద్ధిక్‌పాషా, పి.ప్రభాకర్, క్రాంతికుమార్, నరేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో నో బ్యాగ్‌డే

తుంగతుర్తి : వెంపటి ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డేను నిర్వహించారు. విద్యార్థులకు బాలసభ, బ్లూ కలర్ డే, రైమ్స్, చిత్రాల ద్వారా అభినయం చేయించడం, క్విజ్, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చిత్తలూరి వెంకట్రామనరసమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి, రవీందర్, లక్ష్మీనారాయణ, రమాదేవి, మంజుల, యమున, సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన కోటి వృక్షార్చన



తిరుమలగిరిలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, తదితరులు



చివ్వెంల : లక్ష్మణ్‌నాయక్ తండాలో మొక్క నాటి నీరుపోస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత



ఆత్మకూర్ (ఎస్) : మొక్క నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సూర్యాపేట రూరల్ : లక్ష్మీతండాలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి, తదితరులు



నాగారం : ప్రగతినగర్‌లో మొక్క నాటుతున్న డీఆర్డీఓ కిరణ్‌కుమార్, తదితరులు



తుంగతుర్తిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, అధికారులు

తిరుమలగిరి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం తిరుమలగిరిలోని 1వ వార్డులో నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీలత, అనసూయ, ప్రియలతారాము గౌడ్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

సూర్యాపేట రూరల్ : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం లక్ష్మీతండాలోని సంపద వనంలో మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, సీడీపీఓ కిరణ్మయి, ఏపీఓ వెంకన్న, ఏపీఎం వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భారత స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా మండల వ్యాప్తంగా శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. ఉయ్యాలవాడ క్రీడా ప్రాంగణంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, అర్వపల్లిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఓ ఉపేందర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కార్యదర్శులు మాగి నాగయ్య, లింగయ్య, ఈసీ నగేష్, టీఏ దీపిక, ఉపసర్పంచ్‌లు పులిచెర్ల ప్రభాకర్, ఎస్.సుశీల, ఎఫ్ఏలు ఏడుకొండలు, ఎం.మల్లయ్య, వార్డు సభ్యురాలు లక్ష్మమ్మ, కిరణ్ పాల్గొన్నారు.

చివ్వెంల : చివ్వెంల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్‌తండాలో మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత మొక్కలు నాటారు. మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో ఎంపీడీఓ ఎల్.లక్ష్మి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగయ్య, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

ఆత్మకూర్ (ఎస్) : ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ మర్ల స్వర్ణలత అన్నారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పచ్చదనానికి, మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, రానున్న తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, ఏపీఓ ఈశ్వర్, టీఏ విజయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు కృషి చేయాలి

పెన్‌పహాడ్ : గ్రామాల్లో నాటిన మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ అన్నారు. కోటి వృక్షార్చనలో భాగంగా శనివారం మహ్మదాపురంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండేటి రజనీసుధాకర్, ఎంపీటీసీ కొండేటి పవన్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, ఈసీ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి సతీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డీఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఈటూరు ఆవాసం ప్రగతినగర్ వద్ద సంపద వనంలో కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, ఎంపీడీఓ జి.శోభారాణి, సర్పంచ్‌లు పేరాల సరితయాదగిరి, యారాల నర్సింహారెడ్డి, ఇరిగేషన్ ఏఈఈలు స్వరూప్, రవి, ఏపీఓ రవి, సూపరింటెండెంట్ ముత్తయ్య, ఈసీ ముక్కంటి, టీఏలు సురేష్, రాంనరేష్, కార్యదర్శులు భవాని, కొమ్ము అరుణ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. శనివారం గానుగుబండ గ్రామంలో కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, ఏపీఓ కృష్ణయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, కార్యదర్శి కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పోలేపాక పరమేష్, ఈసీ భిక్షం, టీఏ సురేష్, ఎఫ్ఏ స్రవంతి, గుండగాని శ్రీను, దుర్గయ్య, సోమయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. శనివారం వివిధ గ్రామాల్లో నిర్వహించిన కోటి వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఏపీఓ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : ఉయ్యాలవాడలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్



నూతనకల్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, తదితరులు



అర్వపల్లిలో మొక్క నాటుతున్న జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, తదితరులు



చివ్వెంల : ఉండ్రుగొండలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ లక్ష్మి, తదితరులు



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్, తదితరులు



నాగారం : డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధికారులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



చీరలు పంపిణీ చేస్తున్న గుంటకండ్ల సునీత

చివ్వెంల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, సేవాలాల్ తండా, పాండ్యానాయక్ తండా, అక్కలదేవిగూడెం, పాశ్యానాయక్ తండా, పిల్లలజెగ్గు తండాల్లో జగదీష్ రెడ్డి కప్ క్రీడల్లో భాగంగా కోలాట ప్రదర్శన చేసిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక దస్తగిరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

దురాజ్‌పల్లి : ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, ధరావత్ రవి ప్రభుత్వాన్ని కోరారు. తక్కువ పోస్టులు చూపుతూ త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని వ్యతిరేకించారు. శనివా రం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిన రమేష్, బండి రవి, మోహన్, మల్లేష్, సంతోష్, వెంకటేష్, గోపీచంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు ప్రారంభం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు జంగాల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయరాములు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జేరిపోతుల బాబు, చంద్రయ్య, యాదగిరి, విక్రమ్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. శనివారం గానుగుబండ గ్రామంలో సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. జెడ్పీ నిధులు రూ.5లక్షలు, ఎంపీపీ నిధులు రూ.6లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, కార్యదర్శి కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పోలేపాక పరమేష్, గుండగాని శ్రీను, గుండగాని దుర్గయ్య, సూర్యప్రకాష్, సోమయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తి : పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ



తిరుమలగిరి: పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్

ముత్యాలమ్మ పండుగ

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడంలో శనివారం ముత్యాలమ్మ పండుగను భక్తులు వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలో ముత్యాలమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించడంతో బోనాల వేడుకలను మూడు రోజులు నిర్వహిస్తున్నారు. శనివారం ముత్యాలమ్మ నూతన విగ్రహాన్ని గ్రామస్తులు ట్రాక్టర్‌లో ఊరేగించారు. గ్రామస్తులు జలబిందెలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల కొమరయ్య, వల్లపు కళింగం, బొమ్మెర వెంకన్న, మద్దెల కాశీం, చామకూరి లింగయ్య, సోమేశ్వర్, ముత్తయ్య, యాకయ్య, రాము, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో నేడు ముత్యాలమ్మ పండుగ

కోదాడ : కోదాడ పట్టణంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాతానగర్‌లోని అమ్మవారి దేవాలయం, ప్రభుత్వ వైద్యశాలలోని దేవాలయాలను సుందరంగా అలంకరించారు. అమ్మవారికి బోనాలు చెల్లించిన అనంతరం పట్టణంలో ప్రభబండ్లతో ఊరేగింపు నిర్వహించనున్నారు.

ఓటరు నమోదు శిబిరాల పరిశీలన

అర్వపల్లి : ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. శనివారం జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి తదితర ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు నవనీత, సునంద, భాగ్యమ్మ, అంజమ్మ, శ్రీదేవి, ఖమ్మంపాటి సైదులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

తుంగతుర్తి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి, సింగారం తండాల్లో ప్రత్యేక ఓటరు నమోదు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఓటరు నమోదుపై స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటుహక్కు నమోదుపై అవగాహన కల్పించాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఆయనతోపాటు బీఎల్‌ఓలు తదితరులు ఉన్నారు.

వార్డులో సమస్యలు పరిష్కరిస్తా

- మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట రూరల్ : 10వ వార్డు జనగామ క్రాస్ రోడ్డు నుంచి పిల్లలమర్రికి వెళ్లే దారిలో టీచర్స్ కాలనీ, భాగ్యలక్ష్మి టౌన్ షిప్ ప్రాంతాల్లో శనివారం మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రికి వివరించారు. త్వరలోనే సీసీ రోడ్లు, డ్రెయినేజీల పనులు చేయిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ కసుకు రేణుక, 13వ వార్డు అధ్యక్షుడు రఫీ, బోడ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : వార్డులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

సూర్యాపేట : అభివృద్ధి, ప్రగతిని చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం కాసరబాద, సపావత్ తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఈదుల యాదగిరి, సంకరమద్ది రమణారెడ్డి, ఎంపీటీసీ నాగమ్మ, సైదులు, సర్పంచ్ రేణుక, నరేష్, లాలు నాయక్, సురేందర్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆటోనగర్ కమిటీ సభ్యులు

నూతనంగా ఎన్నికైన సూర్యాపేట ఆటోనగర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం మంత్రి జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. సూర్యాపేట ఆటోనగర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

ఆటోనగర్‌లోని డీసీఎం, లారీ మెకానిక్, ట్రాక్టర్, కార్, ఆటో మెకానిక్, డేటింగ్ అండ్ కలరింగ్, రెగ్జిన్ వర్కర్స్ యూనియన్లు సంయుక్తంగా సూర్యాపేట ఆటోనగర్ అసోసియేషన్‌గా ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు శనివారం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడి రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులుగా దేశోజు యాదగిరి, కోశాధికారిగా షేక్ సలీం, కార్యదర్శిగా కడారి వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షుడిగా దీకొండ మల్లయ్య, సహాయ కార్యదర్శిగా తోట మహేష్, గౌరవ సలహాదారులుగా ఎం.ఖాదర్ బెగ్, పందిళ్లపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, బాలశౌరి, చేపూరి సుదర్శన్ నాయుడు, గంపల బాలయ్య, షేక్ జాని, తాటి రాంబాబులతోపాటుగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మంత్రి జగదీష్ రెడ్డికి సన్మానం..

నాగారం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవ సారి టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి జగదీష్ రెడ్డిని నాగారం మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం సూర్యాపేటలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, సత్యనారాయణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



నాగారం : మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలోని పలువురు నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, రవీందర్, షకీల్, సందీప్, నాని, తరుణ్, ప్రవీణ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన అంగన్‌వాడీలు

తిరుమలగిరి : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, హెల్పర్లకు రూ.50 వేల రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ బాధ్యుడు సత్యనారాయణ గౌడ్, స్వరూపరాణి, రాధ, మంగమ్మ, ధనలక్ష్మి, ప్రభావతి, మాధవి, సబిత, వసంత, హిరోని, శోభా, భారతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనంతుల సత్తయ్య తండ్రి అనంతుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కడియం పరమేశ్వర్, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, దేవరకొండ మురళి, అనంతుల మల్లయ్య, ఎల్క సైదులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై..

ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో డి.కొత్తపల్లికి చెందిన దోమలపల్లి గోవర్ధన్‌తో పాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, అర్వపల్లి జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

మద్దిరాల : మద్దిరాల మండల కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ మద్దిరాల మండల గౌడ కులస్తులు శనివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కన్న వీరన్నగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆకుల ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు మోడెం వెంకన్న, తీగల వెంకన్న, రేసు వెంకన్న, ముప్పిడి నర్సయ్యగౌడ్, తాందారి ప్రతాప్, గుండ్ల నాగయ్య, శిలివేరు లింగరాజు, గడ్డమీది మహేష్, పాలబిందెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నాగారం : నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎప్పటికీ ఒక్కటే..



మాట్లాడుతున్న అశోక్‌బాబు

దురాజ్‌పల్లి : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎప్పటికీ ఒక్కటే అని బీజేపీ సూర్యాపేట సెంట్రల్ ఇన్‌చార్జ్, పాండిచ్చేరి ఎమ్మెల్యే అశోక్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో పెట్టిన అవిశ్వాస తీర్మానానికి, రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. గ్రామాల్లో రైతు వేదికలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులను కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఏర్పాటు చేశారని తెలిపారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రం రైతుల ఆత్మహత్యలు, అత్యాచారాలు, హత్యల్లో మొదటి స్థానానికి వచ్చిందన్నారు. భారతీయ జనతా పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే కీలకమని, అందరం కలిసి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు, నాయకులు కర్నాటి కిషన్, చలమల్ల నరసింహ, మన్మథరెడ్డి, కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల స్థితిగతులపై అధ్యయనం

పెన్‌పహాడ్ : సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైదరాబాద్‌కు చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు గ్రామీణ ప్రజల కుటుంబ స్థితిగతులపై అధ్యయనం చేసినట్లు కేవీకే శాస్త్రవేత్త డి.ఆదర్శ్, ఎ.కిరణ్ తెలిపారు. శనివారం సింగారెడ్డిపాలెంలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సును వారు పరిశీలించారు. గ్రామ వనరులు, రైతుల వర్గీకరణ, జనాభా, భౌగోళిక ప్రాంతం, వ్యవసాయ దిగుబడులు తదితర అంశాలపై విద్యార్థులు వెన్‌డయాగ్రమ్, చిత్రాల రూపంలో ప్రదర్శించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీపుద్దిన్, ఉప సర్పంచ్ లింగయ్య, రైతులు మాధవరావు, రవీందర్, వెంకన్న, సైదులు, వెంకులు, కలమ్మ, వజ్రమ్మ, విద్యార్థులు ప్రవీణ్, హేమంత్, శివ, సాయి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాశాల విద్యార్థులు